Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ···· Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 228 పేజీలు 8 వెల : 5 మంగళవారం 24 మార్చి 2026









## మాట్లాడే దమ్ము, ధైర్యం లేదా జగన్?

అమరావతి: మాజీ మంత్రి వివేకా హత్య కేసును ప్రస్తావిస్తే.. ఆస్తుల గురించి మాట్లాడుతున్నారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. ఇంకొకరి ఆస్తిని అనుభవిస్తోంది తాను కాదని, జగన్ అని చెప్పారు. " నా పోరాటం, అజెండా ఆస్తులు కాదు. ఆస్తులే నా అజెండా అయితే ఎప్పుడో కోర్టుకు వెళ్లేదానిని. ఆస్తులపై నా తల్లి విజయమ్మ స్పష్టత ఇచ్చారు. లేఖ ద్వారా వాస్తవాలు చెప్పారు. స్పష్టత ఇచ్చినా వైకాపా నేతలు మొరుగుతున్నారు. విజయమ్మ విడుదల చేసిన లేఖ నిజం కాదని చెబుతున్నారు. విజయమ్మపై ఒత్తిడి చేసి సంతకం చేయించానని ఆరోపిస్తున్నారు. ఒక వేళ నేను ఒత్తిడి చేస్తే.. ఈ సంతకం నాది కాదని ఆమె చెప్పలేరా? లేఖ వాస్తవమని తెలుసు కాబట్టే జగన్ మాట్లాడలేదు. మరి, తన సైన్యంతో సోషల్ మీడియాలో మాట్లాడించడం ఎందుకు? మాట్లాడే దమ్ము, ధైర్యం ఆయనకు లేదా? సాక్షిలో రాజశేఖర్‌రెడ్డి ఫొటో, సత్యమేవ జయతే అని బ్యానర్ వేశారు. విజయమ్మ లేఖను కనీసం చివరి పేజీలో అయినా వేశారా? సత్యం పట్ల వారికున్న గౌరవం ఎంతో దీనిని బట్టే తెలుస్తోంది" అని షర్మిల ఆరోపించారు.



# ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు..
# స్టీల్ సిటీకి ఫౌండేషన్.

అనకాపల్లి:ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్.

అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశాం అని అన్నారు. దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం. ఏపీలో ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలి. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుందని చంద్రబాబు అన్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తున్నాం. కేంద్రం సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది. ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. క్వాంటమ్ వ్యాలీకి కేరాఫ్‌గా అమరావతి మారబోతోంది. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజలకు అధిక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆర్సెలార్ పెట్టుబడులు తమలో విశ్వాసం మరింత పెంచాయని అన్నారు. చంద్రబాబు వంటి దార్శనిక నేత ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, చంద్రబాబు వల్లే ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని అమిత్ షా కూడా చెప్పారని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెడుతున్న స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 'ఆర్సెలార్ స్టీల్ఎ÷-లాంట్ పెట్టుబడులు మాలో విశ్వాసాన్ని పెంచాయి. పెట్టుబడులు రావాలంటే దార్శనికత ఉన్న నేత కావాలని ఎన్నికల్లో చెప్పాను. లక్ష్మీ మిత్తల్‌ను ఒప్పించి పెట్టుబడులు తీసుకురావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం. రాజకీయ ధురంధరుడు చంద్రబాబు వల్లే పెట్టుబడులు వస్తున్నాయి. అదే విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా చెప్పారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ఎ÷-లాంట్ ఏర్పాటు కాబోతోందని పవన్ కల్యాణ్ తెలిపారు.



## ఏపీ రాజధాని అమరావతిలో భారీ అగ్ని ప్రమాదం

తుళ్లూరు: ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి సమీపంలో ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద సోమవారం రాత్రి 11 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నిల్వ చేసిన పైపులకు నిప్పంటుకొని ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో స్థానికులు, కంపెనీ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. మూడు అగ్నిమాపక శకటాలతోపాటు పోలీసు సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. దట్టమైన పొగతో మంటలు ఎగసి పడటంతో అదుపు చేయటం కష్టంగా మారింది.

కొద్దిరోజుల కిందటే వెలగపూడి సమీపంలో ఎల్అండ్‌టీ కంపెనీకి చెందిన రూ.కోట్ల విలువైన హెచ్‌డీపీఈ పైపులు ఇదే తరహాలో మంటల్లో బుగ్గి అయ్యాయి. ఆ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. ఆ దర్యాప్తు ముగియక ముందే మరో ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం. వరుస ఘటనల నేపథ్యంలో.. కుట్రకోణం ఉందనే అనుమానం బలపడుతోంది. మరోవైపు గుత్తేదారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటివి జరుగుతున్నాయన్న విమర్శలూ వినిపిస్తున్నాయి.

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు

బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?

బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు




రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పలు చెరిగారు.




## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు

హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్

హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు.

## మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు

రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ

ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్

గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్

శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి




హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు.

# మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం



హైదరాబాద్:ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# మిట్టల్ స్టీల్‌తో పారిశ్రామిక హబ్‌గా విశాఖ

అమరావతి: ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ఎ÷–లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ ఎ÷–లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ఎ÷–లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ఎ÷–లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు




హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం
అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.
మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

## క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

హైదరాబాద్: క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷–గ్గ్÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷–గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷–లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.?




# విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

**రెడు కుటుంబాలకు కోటి చొప్పన చెక్కులు అందచేత**

హైదరాబాద్: విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాం. సీపెక్ సర్వే ప్రకారం తేలిన కుటుంబాలన్నింటికీ రూ. 5 లక్షల బీమా వర్తిస్తుంది కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దని భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చాం అని ఈ సందర్భంగా సిఎం అన్నారు.విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఓర్సు సురేశ్, ముక్తార్
బేగ్ కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున చెక్కులు రేవంత్ రెడ్డి అందచేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాం అన్నారు.

# భారీగా తగ్గిన బంగారం ధరలు

## యుద్ధ ప్రభావంతో దిగివస్తున్న రేట్లు

హైదరాబాద్:అమెరికా–ఇరాన్ మధ్య దాడులు ముదురుతుండటం, వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు పెరుగుతాయన్న ఆందోళనల వల్ల ప్రపంచ మార్కెట్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దింతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా
పడిపోయాయి. అమెరికా–ఇరాన్ యుద్ధం తీవ్రతరం కావడం, ముడి చమురు ధరలు అధికంగా ఉండటంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధం మొదలైన కొత్తలో అందరూ పోటీ పడి బంగారం కొనడంతో ధరలు ఆకాశానికి అంటాయి. ఇప్పుడు అంత రేటు పెట్టి ఎవరూ కొనలేక పోతుండటంతో ధరలు మెల్లగా దిగివస్తున్నాయి. ధరలు బాగా పెరిగినప్పుడు కొన్నవారు, ఇప్పుడు ఆ లాభాన్ని నగదుగా మార్చుకోవడానికి ఉన్న బంగారాన్ని అమ్మేస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో బంగారం నిల్వలు పెరిగి ధరలు తగ్గుతున్నాయి. బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉండటంతో, ప్రజలు బంగారం మీద కంటే డిపాజిట్లు లేదా బాండ్ల మీద పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం మొదలైంది. ఇది కూడా వడ్డీ రేట్లు పెరగడానికి దారితీస్తోంది. సోమవారం 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.595 తగ్గి రూ.14,002, 22క్యారెట్ల ధర రూ. 545 తగ్గి రూ. 12,835, 18 క్యారెట్ల ధర రూ.446 తగ్గి రూ.10,502.
10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,950 తగ్గి రూ.1,40,020, 22 క్యారెట్ల బంగారం ధర రూ.5,450 తగ్గి రూ.1,28,350, 18 క్యారెట్ల బంగారం ధర రూ.4,460 తగ్గి రూ.1,05,020 వద్ద చేరింది. హైదరాబాద్,వరంగల్,నిజామాబాద్, ఖమ్మంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502కు చేరింది. విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి ధర రూ.15 తగ్గి రూ.230, కేజీకి రూ.2,30,000 వద్ద రూ.15,000 తగ్గింది.

# నేడు ప్రపంచ టిబి దినోత్సవం




హైదరాబాద్: మాయమైందనుకున్న క్షయ వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. చాపకింద నీరులా వ్యాప్తి చెందుతోంది. కేంద్రప్రభుత్వం కట్టడి చర్యలు తీసుకుంటున్నా, ప్రజల నిర్లక్ష్యం కారణంగా మళ్లీ వ్యాప్తిం చెందుతోంది. వ్యాధి బారిన పడ్డవారు సరిగా గుర్తించకపోవడం, వైద్యుల సలహాలు పాటించక పోవడం, సరైన చికిత్స తీసుకోక పోవడం వంటి కారణాలతో మళ్లీ వ్యాప్తి చెందుతోంది. ఈ క్రమంలో సామాజిక బాధ్యతయగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంగా ఏర్పడి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. 24న మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించబోతున్నారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంతి,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం
కోసం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని,డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి మూడు నిముషాలకు ఇద్దరు వ్యక్తులు టిబి కారణంగా చనిపోతున్నారని, ఇది అత్యంత బాధాకరమైన విషయమని, ప్రజలు చైతన్యం కావాలని నాపా ప్రతినిదులు సూచించారు. టిబికి ఆధునిక
వైద్య చికిత్స అందుబాటులో ఉందని, ఇది క్యూరబుల్ అని అన్నారు. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది క్షయవ్యాధి బారినపడుతున్నారని అన్నారు.ఏళ్ళ తరబడి క్షయవ్యాధి అనేది వైద్యపరమైన చిక్కులు, సామాజిక మరియు ఆర్థిక ఇబందులు చూపుతుందని అన్నారు. ఈ క్షయవ్యాధి ప్రపంచ మరణానికి ప్రధాన కారణం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేపెందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. వాడుక భాషలో టిబిగా పిలిచే క్షయ వ్యాధి వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్దం కావాలన్నారు. తాము నిర్వహించే వాకథాన్ ప్రజల్లో చైతన్యం కలిగిస్తే అంతకు మించిన లక్ష్యం మరోటి లేదన్నారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

హైదరాబాద్: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ‘ మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.’మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు.

# బియ్యం ఎగుముతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

హైదరాబాద్:బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ‘బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు.




## ఆత్మకారు ఉత్తేజిత ఆత్మకూరు మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ వెంకట శివ చంద్రగిరి సార్ గారు

## బైకు ప్రమాదం వ్యక్తికి తీవ్ర గాయాలు.

**ఉత్తేజిత ప్రతినిధి సి.బెళగల్ మార్చి 24**

సి బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామ సమీపంలో గల జిక్క జీవ వాగువద్ద సోమవారం జరిగిన బైక్ ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే గూడూరు కు చెందిన బోయ మధు 40 సంవత్సరాలు మద్యం మత్తులో బైకును అతివేగంగా నడిపి పోలకల్ గ్రామానికి చెందిన ఆగి ఉన్న వ్యక్తిబైకును బలంగా ఢీకొట్టడంతో గూడూరు కు చెందిన మధు తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేయగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డవ్యక్తిని అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో అతివేగంగా బైకును నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.



# హర్మ్యూజ్‌పై అల్టిమేటం

కైరో: పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ మరింత తీవ్రస్థాయికి చేరుతోంది. తమ నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ తాజాగా విరుచుకుపడింది. దక్షిణ ఇజ్రాయెల్‌లోని డిమోనా, అరాద్ నగరాలపై అది జరిపిన దాడుల్లో దాదాపు 200 మంది గాయపడ్డారు. డిమోనాకు సుమారు 10 కిలోమీటర్ల దూరంలోని ఇజ్రాయెల్ అణు పరిశోధన కేంద్రాన్ని ఇరాన్ లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు- హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లోగా తిరిగి తెరవాలంటూ టెహ్రాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్కేంద్రాలను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. ఆయన హెచ్చరికపై టెహ్రాన్ దీటుగా స్పందించింది. తమ విద్యుత్కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే.. పశ్చిమాసియా వ్యాప్తంగా కీలక మౌలిక సదుపాయాలు, ఇంధన వసతులను ధ్వంసం చేస్తామని బదులిచ్చింది. హర్మ్యూజ్‌ను పూర్తిగా మూసివేస్తామనీ హెచ్చరించింది.నతాంజ్‌పై దాడికి ప్రతిగా.. ఇజ్రాయెల్ అణ్వాయుధ కార్యక్రమంలో అత్యంత కీలకమైన ది షిమోన్ పెరెస్ నెగెవ్ అణు పరిశోధన కేంద్రాన్ని ఇరాన్ శనివారం రాత్రి లక్ష్యంగా చేసుకుంది. దానిపైకి క్షిపణులను ప్రయోగించింది. టెహ్రాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణుల్లో రెండింటిని ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకోలేకపోయాయి. వందల కిలోల పేలుడు పదార్థాలతో దూసుకొచ్చిన ఈ క్షిపణుల్లో ఒకటి డిమోనాలో, మరొకటి అరాద్‌లో పడ్డాయి. దీంతో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. రెండు నగరాల్లో కలిపి దాదాపు 200 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరు చిన్నారులు సహా 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు గుర్తించినప్పటికీ.. వాటిని అడ్డుకోలేకపోవడంపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. తాజా దాడుల్లో అణు పరిశోధన కేంద్రం దెబ్బతినలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) కూడా 'ఎక్స్'లో ఇదే విషయాన్ని పేర్కొంది. డిమోనాను 'లిటిల్ ఇండియా'గా పిలుస్తారు. ఇక్కడ భారత సంతతి ప్రజలు దాదాపు 7,500 మంది నివసిస్తున్నారు. వీరిలో అత్యధికులు మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్‌ల నుంచి వచ్చి స్థిరపడ్డవారే.

డిమోనా, అరాద్‌లపై దాడుల తర్వాత ఇరాన్ సైనికాధికారులు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ గగనతలానికి ప్రస్తుతం రక్షణ లేదన్నారు. ఇకపై తాము చేసే దాడులు వాషింగ్టన్, టెల్‌అవీవ్‌లను ఆశ్చర్యపరుస్తాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతాల గగనతలంలో తమ క్షిపణులు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయని ఇరాన్ ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ఫోర్స్ అధిపతి మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ మూసావి అన్నారు.

సెంట్రల్ ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్లస్టర్ బాంబులతో ఆదివారం దాడులు చేసింది. టెల్ అవీవ్‌తో పాటు దాని సమీప నగరాల్లో ఈ పేలుడు పదార్థాల కారణంగా 36 మంది గాయపడ్డారు. వారిలో 19 మంది చిన్నారులే.

**హర్మ్యూజ్‌ను తెరవకపోతే..: ట్రంప్**

హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లోగా తిరిగి తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ శనివారం రాత్రి అల్టిమేటం జారీ చేశారు. లేకపోతే ఆ దేశంలోని విద్యుత్ కేంద్రాలను నాశనం చేస్తామని, అతిపెద్ద విద్యుత్కేంద్రంపై దాడితో ఆ పనిని మొదలుపెడతామని 'ట్రూత్ సోషల్' వేదికగా హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) స్పందించింది. తమ విద్యుత్కేంద్రాలపై అమెరికా దాడి చేస్తే.. హర్మ్యూజ్‌ను పూర్తిగా మూసివేస్తామని పేర్కొంది. కట్టుదిట్టమైన భద్రత ఉండే డిమోనా వంటి ప్రాంతంలోనూ తమ క్షిపణులను ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోవడం యుద్ధంలో కొత్త దశకు సంకేతమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బాఘర్ ఘలిబాఫ్ వ్యాఖ్యానించారు. అమెరికా తమ విద్యుత్కేంద్రాలపై దాడులకు దిగితే.. పశ్చిమాసియా వ్యాప్తంగా ఇంధన మౌలిక వసతులను నాశనం చేస్తామని హెచ్చరించారు.

**'ఎఫ్-15'ను కూల్చేశామన్న టెహ్రాన్**

హర్మ్యూజ్ సమీపంలో శత్రువులకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. ఎఫ్-15ను తమ గగనతల రక్షణ వ్యవస్థ విజయవంతంగా లాకింగ్ చేస్తున్నట్లున్న వీడియో ఒకటి ఇరాన్ మీడియాలో విడుదలైంది. అమెరికాతో పాటు సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, ఖతార్ వంటి పశ్చిమాసియా దేశాల వద్ద ఎఫ్-15లు ఉన్నాయి.

**ఇరాన్ క్షిపణి దాడితో ఇజ్రాయెల్‌లోని టెల్‌అవీవ్‌లో ధ్వంసమైన ఓ భవనం**

ఇరాన్‌తో ముప్పు: నెతన్యాహు

ఇరాన్ నుంచి యావత్ ప్రపంచ భద్రతకు ముప్పు పొంచి ఉందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. అందుకే అందరి తరఫున.. అమెరికా, తాము కలిసి ఆ దేశంపై పోరాడుతున్నామని పేర్కొన్నారు. అరాద్‌లో క్షిపణి దాడి జరిగిన ప్రాంతాన్ని ఆయన ఆదివారం సందర్శించారు.

అనంతరం మాట్లాడుతూ.. ఐరోపాపైనా దాడి చేయగల సామర్థ్యం ఇరాన్‌కు ఉందని చెప్పేందుకు డిగో గార్సియాపై అది చేసిన దాడే నిదర్శనమని చెప్పారు. మరోవైపు- నతాంజ్ అణుకేంద్రంపై దాడితో తమకు సంబంధం లేదని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.


ఉత్తర ఇజ్రాయెల్‌లోని కిబుట్జ్ ప్రాంతంపై ఆదివారం రాకెట్ దాడిలో ఓ వ్యక్తి మృత్యువాతపడ్డాడు. ప్రస్తుత యుద్ధం మొదలయ్యాక హెజ్‌బొల్లా దాడితో ఇజ్రాయెల్‌లో నమోదైన తొలి మరణం ఇదే.

దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడిలో నలుగురు హెజ్‌బొల్లా ముష్కరులు హతమయ్యారు.



# రైతులకు పెద్దన్నగా ఉంటా

సిద్దిపేట: అన్నదాతల కళ్లలో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి అభ్యున్నతికి కృషి చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతూ.. అభివృద్ధికి అంకితమవుదామని.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మాట్లాడదామని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం ఆయన ప్రారంభించారు. పైలాన్‌ను ఆవిష్కరించారు. రూ.50 కోట్లతో తలపెట్టిన రిఫైనరీ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్లతో కొండపాకలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, మర్కూక్‌లో రూ.16.62 కోట్లతో తలపెట్టిన తెలంగాణ పబ్లిక్‌స్కూల్, సిద్దిపేట పురపాలికకు రూ.141.34 కోట్లతో ఉద్దేశించిన తాగునీటి పథకం, భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణం.. ఇలా మొత్తం 12 పనులకు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు మహోత్సవం పేరిట ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. రైతుభరోసా నిధులను ల్యాప్‌టాప్‌లో మీట నొక్కి విడుదల చేశారు. ఆయిల్‌పామ్ పరిశ్రమను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. 'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం' బాగుండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. "ఆర్థిక సమస్యలున్నా రైతుభరోసా పంపిణీ చేస్తున్నాం. పెద్దన్నగా వారికి అండగా నిలుస్తా. ప్రస్తుత యాసంగి సీజన్‌కు మొదటి విడతగా రూ.3,600 కోట్లు పంపిణీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం నుంచి అన్నదాతల ఖాతాల్లో సొమ్ము జమవుతుంది. మొత్తంగా 45 రోజుల వ్యవధిలో రూ.9వేల కోట్లు ఇస్తాం. గతంలో తొమ్మిది రోజుల్లోనే పంపిణీ చేశాం. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విడతల వారీగా ఇస్తున్నాం. నర్మెటలో ఆయిల్‌పామ్ పరిశ్రమను ప్రారంభించడంతో పాటు రూ.50 కోట్లతో రిఫైనరీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశాం. ఇతర నియోజకవర్గాల మాదిరిగానే, సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాం.



ఆయిల్‌పామ్ కర్మాగారం ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో నవీన్‌యాదవ్, సుదర్శన్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి, పొన్నం ప్రభాకర్, రఘునందన్‌రావు, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, బీర్ల అయిలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, వేం నరేందర్‌రెడ్డి, హైమావతి, యాస్మిన్ బాషా, స్వాతి తదితరులు

యూరియా కొరత నివారించేందుకు..

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో వానాకాలం సీజన్‌లో యూరియా సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశంతోనే ఇప్పటి నుంచే కేంద్రం అధికంగా యూరియా కేటాయించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రస్తుత యాసంగి సీజన్‌లో 11.50 లక్షల టన్నుల యూరియా పంపిణీ జరిగింది. రామగుండంలోని ఆర్‌ఎఫ్‌సీఎల్ కర్మాగారంలో ఉత్పత్తి చేసే యూరియా మొత్తాన్ని రాష్ట్రానికే కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించాం. ఇందుకోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, భాజపా ఎంపీలు ప్రధాని మోదీని కలవాలి. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారం కోరండి.

**పంటల మార్పిడిపై చైతన్యం..**

దేశంలోనే రాష్ట్రంలో వరి సాగు అధికం. ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌లో 71 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించేందుకు అంగీకరించింది. పంటల మార్పిడి దిశగా రైతులను చైతన్యం చేయాలి. ఆయిల్‌పామ్, వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 3లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేశారు. గతంలో రంగారెడ్డి జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసేవారు. ప్రస్తుతం పట్టణీకరణ నేపథ్యంలో వీటి సాగు తగ్గింది. అన్ని రకాల పంటలు సాగుచేసేలా రైతులకు అవగాహన కల్పించి, ప్రధానంగా పంటల మార్పిడి దిశగా వారిలో చైతన్యం తేవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.

**పుంగనూరు ఆవులను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

కొడంగల్‌లో ఆయిల్‌పామ్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి

కొడంగల్‌లోనూ ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటుపై సమీక్షించాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహను సీఎం రేవంత్ కోరారు. "నిజామాబాద్ జిల్లా అంకాపూర్ గ్రామంలోని రైతులు వాణిజ్య పంటల సాగుతో ఆర్థికంగా బలోపేతమయ్యారు. ఇదే మాదిరిగా రాష్ట్రంలోని 12,728 గ్రామాల్లో రైతులు మారాలి. ఇందుకు వ్యవసాయశాఖ లాభసాటి పంటల ప్రణాళికలు సిద్ధం చేయాలి. రైతులను చైతన్యం చేస్తే మార్పు సాధ్యమవుతుంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం.

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది.భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్దం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి.

సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

ఉత్తేజిత దినపత్రిక

# రైతులను చైతన్య పరచడానికే ఏపీ ఏఐఎంఎస్ యాప్... ఏవో సురేష్ కుమార్

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



రైతులకు సరైన సమయంలో సమాచారం అందించి రైతులను చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏపీ--ఏఐఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ--ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంటల యాజమాన్యం గురించి,తెగుళ్ళ నివారణ గురించి,ప్రభుత్వ పథకాల గురించి,వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం గురించి ఈ యాప్ తెలియజేస్తుందని ఆయన వివరించారు.
అదేవిధంగా ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులను, పంట ధాన్యాల మార్కెట్ స్థితిగతులను, పంటలకు సోగిన తెగులు నివారణ సూచనలను,ప్రభుత్వం అందించే యంత్రాలు వివరాలను ఈ యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.రైతులకు సంబంధించిన సమస్యలను కూడా ఈ యాప్ ద్వారానే వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కార మార్గం తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.కావున రైతులందరూ ఏపీ--ఏఐఎంఎస్ యాప్ ను ఫోన్ నందు ఇన్స్టాల్ చేసుకుని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రైతు విశిష్ట సంఖ్య పెండింగ్ గల రైతులు ఆర్ఎస్కే లను సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందాలని,విశిష్ట సంఖ్యలేని రైతులకు ప్రభుత్వం నుంచి అందే ఏ పథకాలు వర్తించవని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీ నారాయణ,విఏఏ సూర్య ప్రకాశ్ రెడ్డి,ఎంపీఈఓ స్రవంతి మరియు రైతులకు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకోవాలి.....

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్**

**దేవనకొండ మార్చి 23 ( ఉత్తేజిత )**



దేశం కోసం 23 సంవత్సరాల వయసులో ప్రాణాన్ని బలిదానం చేసిన అమరులు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో దేశంలో రాజ్యమేలుతున్న కార్పొరేటు ,అవినీతి, మత రాజకీయాలపై పోరాడుదామని, అందుకు యువత విస్తృత పోరాటాలకు రావాల్సి న అవసరం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ముక్కెల్ల అశోక్ , డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు యువతను కోరారు....
భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా దేవనకొండ మండల కేంద్రంలోను, కోటకొండ, తెర్నేకల్, కుంకునూరు గ్రామాలలో అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లకు నివాళి అర్పించారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వై మహేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అనేకమంది తమ ప్రాణాలను పనంగా పెట్టారని వారిలో దేశ స్వాతంత్ర సమరంను విప్లవం వైపు నడిపిన వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లని వారు పేర్కొన్నారురూ భగత్ సింగ్ సుఖదేవ్, రాజ్ గురు 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించారని వారి పోరాటం కేవలం బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై మాత్రమే కాదు సమాజంలో ఉన్న అన్యాయం, దోపిడి, మతోన్మాదం, మూఢనమ్మకాలపైన వారి పేర్కొన్నారు ,సామ్రాజ్యవాదం అనేది మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థ అని నేడు కొత్త రూపాల్లో అదే సామ్రాజ్యవాదం తిరిగి పెట్రేగిపోతోందాని పేర్కొన్నారు,కార్పొరేట్ శక్తులు దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరిస్తున్నాయి. యువతకు ఉద్యోగాలు లేకుండా, రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా, కార్మికులకు శ్రమకి తగ్గ వేతనం, భద్రత లేకుండా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు యువతను దారి మళ్ళిస్తున్న అతి పెద్ద ప్రమాదమే డ్రగ్స్, నిరుద్యోగం, నిరాశ, ఆర్థిక అసమానతలు ఇవన్నీ కలసి యువతను మత్తు పదార్థాల వైపు నెడుతున్నాయనీ అన్నారు, చైతన్యవంతమైన యువతను బలహీనపరచడానికి పనిచేసే ఒక సామాజిక ఆర్థిక కుట్ర యువత పోరాట పంథాను విడిచిపెట్టి మత్తులో మునిగితే, దోపిడీ వ్యవస్థకు ఎలాంటి ప్రతిఘటన ఉండదనీ కార్పొరేట్ మతశక్తుల ఆలోచనగా ఉందని వారి పేర్కొన్నారు
మతతత్వం కూడా యువతను మోసం చేసే ఆయుధాలే నని భగత్ సింగ్ స్పష్టంగా మతతత్వాన్ని వ్యతిరేకించారనీ పేర్కొన్నారు
విద్య, ఆరోగ్యం, ఉపాధి ఇవి హక్కులుగా మారాలనీ యువతకు ఉద్యోగ హామీ, రైతుకు గిట్టుబాటు ధర, కార్మికునికి పనికి తగ్గ వేతనం, భద్రత ఇవన్నీ సోషలిస్టు విధానంలోనే సాధ్యమని వారి పేర్కొన్నారు, భగత్ సింగ్ పేర్కొన్నట్లు సంపూర్ణ ఆర్థిక, రాజకీయ, సామాజిక భారతమే యువత లక్ష్యంగా ఉండాలని వారు పేర్కొన్నారు అనంతరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు కార్యక్రమంలో యూసుఫ్ భాష, వీరేంద్ర నాయుడు, రంగన్న, పాండురంగడు, పెద్దయ్య, రామాంజనేయులు, బలరాముడు, మధు, రంగడు, రాము, పెద్దయ్య, చిన్న రాయుడు, అనిల్ కుమార్, నాగేంద్ర, మహబూబ్ భాషా, సుధాకర్ ,రవీంద్ర, బజారి ,పరమేష్ దొడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం :- పి డి యస్ యు గోనెగండ్ల మండల అధ్యక్షుడు మునిస్వామి




**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ రిపోర్టర్ రుద్ర :-**

జాతీయ ఉద్యమ నాయకులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సభ గోనెగండ్ల మండలంలో ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(గ్రాణుశాఖ ) గోనెగండ్ల మండల అధ్యక్షుడు మునుస్వామి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజల స్వేచ్ఛ, స్వతంత్రం కోసం ఎంతోమంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారిలో అగ్ర గన్యలు కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు అని కొనియాడారు. సామ్రాజ్యవాదుల ఆదిపత్యం పీకి పారేయాలి అంటే భారతదేశంలో ఒకే ఒక ఆయుధం అది శ్రామిక వర్గ విప్లవమని భగత్ సింగ్ వందేళ్ళ క్రితమే చెప్పాడు. 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరు ముగ్గరుని క్రూరంగా ఉరి తీసారు. మాతృదేశ విముక్తి కోసం ఎన్ని సారులు అయినా ఉరితాలను పూలమాలుగా స్వీకరిస్తానని కామ్రేడ్ భగత్ సింగ్ ధైర్యంగా ప్రకటించాడని పిడియస్ యూ గోనెగండ్ల మండల అధ్యక్షుడు మునుస్వామి తెలిపారు. సామ్రాజ్యవాద వ్యతిరేకత నిజమైన దేశభక్తిలి ఆని ఆనాడు భగత్ సింగ్ నినదించాడు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోచుకుంటే నేడు అమెరికా సామ్రాజ్యవాదం భారత్ తో సహా ప్రపంచ దేశాల్ని దోచుకుంటుంది. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించడం అంటే భగత్ సింగ్ కలల కన్నా నూతన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడమే. చమురు సంపద దురాక్రమణకై ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధహస్తాలకు తాకట్టు పెట్టే అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాల్లో నిరసిస్తూ సమరశీల ఉద్యమాలు భగత్ సింగ్ స్ఫూర్తితో నిర్మించాలని అన్నారు.
. ఈ కార్యక్రమంలో ఓబులేష్, చరణ్, సూరి, సాగర్, చిన్న, వెంకీ, తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మిక తనిఖీ

**ఉత్తేజిత ఆత్మకూరు కొత్తపల్లి :**



స్వర్ణ గ్రామ సచివాలయం ని ఆకస్మిక తనిఖీ చేయడం అయినది అలాగే ఆధార్ స్పెషల్ క్యాంప్ ని కూడా పర్యవేక్షించడమ్ జరిగినది.. మరియు సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించవలెనని అలాగే పెండింగ్ సర్వేలు త్వరగా కంప్లీట్ చేయమని చెప్పడం జరిగింది.

# ఏఐటియుసి మహాసభల కరపత్రం విడుదల

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**




:ఏప్రిల్ 6,7తేదీల్లో నందికొట్కూరులో జరుగు ఏఐటియుసి నంద్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బేతంచర్ల మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయం నందు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్,లుఏఐటియుసి జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా విభజన తర్వాత గత మూడు సంవత్సరాల కాలంలో కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను చేపట్టి కార్మికులకు ఉద్యోగులకు ఏఐటియుసి ఎర్రజెండా అండగా నిలబడి పోరాటం చేసిందని రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించేందుకు నందికొట్కూరులో జరిగే మహాసభలోచర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకొని వచ్చి కార్మిక హక్కులను హరించారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పారని కార్పొరేట్లకు కొమ్ముగాస్తు 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు12 గంటలు పని చేయాలని అతివేగంగా చట్టాన్ని తీసుకురావడం కార్మికులను శ్రమ దోపిడీ చేయడం,బానిసలుగా చేయడం దుర్మార్గమని ఈ పాలకుల వ్యతిరేక విధానాలపై మరింత తీవ్రమైన ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర,తిరుమలేష్,ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

**ప్రభుత్వ పథకాల గురించి వివరణ, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ**

**మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి**

**మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 23:**





నందికొట్కూరు నియోజవర్గం నందికొట్కూరు మండలం వడ్డెమాను గ్రామంలో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాఅన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి రైతులకు ప్రభుత్వ పథకాల గురించి వివరించిన నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి .మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం, కృషి చేస్తున్నారని ముఖ్యంగా రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతు పెట్టుబడి సహాయానికి సహాయపడుతుందని రైతన్న ఖాతాలో అర్హత ఉన్న ప్రతి రైతుకు నగదు జమ ఆయాయని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం రెడ్డి, సర్పంచ్ రామచంద్రయ్య, నాగేశ్వర్ రెడ్డి, గజేంద్ర నాయుడు, దిలీప్ కుమార్ నాయుడు, వెంకటరమణ, అబ్రహం, కర్ణ, గోపాల్ నాయుడు,శేఖర్, విజేయుడు, అగ్రికల్చర్ శివశంకర్, మనోహర్, ఎంపీట గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుకాసురులు

**మండలంలో జోరుగా ఇసుక రవాణా.**
**అధికార పార్టీ నాయకులే సూత్రధారులు**
**పట్టించుకోని సంబంధిత అధికారులు.**
**మన ఇసుక, మన ట్రాక్టర్, మన ప్రభుత్వం**
**ఒక్కో ట్రాక్టర్ కు రోజుకు 1200 చొప్పున ఒప్పందం.**

**ఉత్తేజిత ప్రతినిధి** సి.బెళగల్ మార్చి 17.

మండలంలో ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మండలంలోని తిమ్మం దొడ్డి గ్రామంలో గల తుంగభద్ర నది నుంచి ఇసుక దోపిడి జోరుగా సాగుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా తుంగభద్ర నది నుంచి తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. రోజుకు 180 నుండి 200 ట్రిప్పుల ఇసుక ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. గత వారం రోజుల నుండి యచ్చేదగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాఅధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. రాత్రి పగలు రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు రయ్ రయ్ మంటూ వెళ్తున్న పట్టించుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గతంలో మాదిరిగా అధికార పార్టీ నాయకులే ఇసుక దోపిడీకి సూత్రధారులుగా ఉన్నట్లు సమాచారం. మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారుల సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు ముఖ్య కారణం ప్రభుత్వం ఏర్పాటుచేసిన సింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాలలో ఇసుకరిచ్చులలో ఇసుక నిల్వ లేకపోవడంతో అక్రమ ఇసుక రవాణా దారులకు భలే గిరాకీపెరిగింది. ఇదే అదనుగా భావించిన అధికార పార్టీకి చెందిన నాయకులే రోజుకు ఒక్కో ట్రాక్టర్ కు 1200 రూపాయలు ప్రకారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ట్రాక్టర్ కు 3000 నుండి 4000 రూపాయలు వరకు ప్రజల నుండి వసూలు చేస్తున్నట్టు సమాచారం.

**మన ఇసుక, మన ట్రాక్టర్, మన ప్రభుత్వం---------?**

ఇసుక అవసరం ఉన్న వ్యక్తులు ఇసుకరించల వద్ద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ఇసుక రవాణా ఏర్పాటు చేసింది. ఈ విధంగా దరఖాస్తు చేసుకున్న ట్రాక్టర్లకు ఇసుకరించల వద్ద ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం చెబుతుంది. కానీ మండలంలోని చోటామోటా నాయకులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరూ చేస్తూ తుంగభద్ర నది మనదే, ట్రాక్టర్ మనదే, ప్రభుత్వం మనదే, ఇసుకా మనదే ఇసుక రవాణాను అడ్డగించేది ఎవరు అన్న రీతిలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ అందిన కాటికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను అందించాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**ఇసుక తరలింపు పై తహసిల్దారు వెంకటలక్ష్మివివరణ ----**






తుంగభద్ర నది నుంచి రాత్రి వేళలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని విషయంపై ఉదయం న్యూస్ రిపోర్టర్ మండల తహసిల్దార్ వెంకటలక్ష్మిని చరవాణి ద్వారా వివరణ కోరగా ఇసుకకు సంబంధించి మండలంలో ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎవరికైనా ఇసుక అవసరం అనుకుంటే వారి వారి అవసరాల నిమిత్తం గ్రామ కార్యదర్శి లేదా ఏపీ సాండ్ పోర్టల్ అనుమతులు తీసుకొని ఇసుక వాడుకోవాలన్నారు. అంతేగాని అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా వ్యాపారం కోసం తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె (వెంకటలక్ష్మి) స్పష్టం చేశారు.



సి బెళగల్ తహసిల్దార్ వెంకటలక్ష్మి

# మీనీగోకులం షెడ్డును ప్రారంభించిన- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి.

**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-**



గోనెగండ్ల మండల పరిధిలోని ఎన్నకండ్ల గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పర్యటించారు.గ్రామంలో భగవంత్ రెడ్డి అనే రైతుది 20లక్షల రూపాయలతో మీనీగోకులం షెడ్డును ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాధ్యం అని తెలిపారు.అలాగే గ్రామంలో ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.గ్రామంలో త్రాగునీటి సమస్య ఉంది ఆ సమస్యను తోందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటన్నరి డాక్టర్ నిర్మల్లా దేవి,ఎంపీడీవో మణి మంజరి, డ్యూపీటీ ఎంపీడీవో అనంతసేనా,పీఆర్ ఏఈ శంకర్,ఆర్ డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్,ఏఈ శ్రీనివాస్ రెడ్డి, పలు శాఖల అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య నాయుడు, గ్రామ అధ్యక్షులు భగవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కున్నారు రమణ,బజారి రెడ్డి,టిడిపి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు పదవీ విరమణ వయసు పెంపు

**60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన ఏపి ప్రభుత్వం**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శనివారం సమావేశమైన మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నారాయణ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వయసు సడలింపు అంశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిరాకరించగా.. కూటమి ప్రభుత్వం మాత్రం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఉద్యోగులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు మేలు చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీయే

**ఈద్ ర్యాలీలో మమత బెనర్జీ వ్యాఖ్యలు**

కోల్‌కతా: దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు ప్రధాని మోదీయే అని విమర్శించారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో శనివారం జరిగిన ఈద్ ర్యాలీలో మమత పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోదీపై, బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీ. బెంగాల్‌ను ఎవరు లక్ష్యంగా చేసుకుంటారో వారు నరకానికి వెళ్తారు. బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం. మోదీ నుంచి, బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం. బెంగాల్ మత సామరస్యాన్ని కాపాడుతాం. సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ. మీ ఓటు హక్కును మోదీ తీసుకోకుండా చూస్తా. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని కాపాడేందుకు పోరాడుదాం. కొందరు ప్రజల ఓట్లు సర్ పేరుతో తీసేశారు. నేను దీనికోసం కోల్‌కతా నుంచి ఢిల్లీ వరకు, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లా. ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందనుకుంటున్నా. బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా' అని మమత వ్యాఖ్యానించారు. అయితే, మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశ, భయంతో మమత ఇలా ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ నేత శిశిర్ బజోరియా అన్నారు. మమత ఉపయోగించిన భాష సరికాదన్నారు. ప్రధాని మోదీని చొరబాటుదారుడు అని ఎవరు అన్నా వారికి రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక, బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడుతాయి.

# బస్సు ఎక్కుతుండగా ప్రమాదం

**మహిళ కలుపై నుంచి వెళ్లిన బస్సు**

యాదగిరిగుట్ట: హైదరాబాద్‌లోని నార్సింగ్‌కు చెందిన అనిత తన కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్టకు వచ్చింది. ఆమె తన కుటుంబ సభ్యులతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుంది. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో అనిత కొండపై ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా.. సడెన్‌గా ఆర్టీసీ బస్సు కదిలింది. ఈ క్రమంలో అనిత కిందపడటంతో బస్సు ఆమె కాలు మీదుగా వెళ్లింది. దీంతో అనిత కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమెను వెంటనే యాదాద్రి టెంపుల్ సిబ్బంది హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# పాడితోనే సిరిసంపదలు: మంత్రి

విజయనగరం: పాడిని నమ్ముకుంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని దేవుపల్లి గ్రామంలో ఎఎంసి చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కత్రిమ లేగదూడల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసం పెంచే రైతులకు తన వంతుగా 25వేలు రూపాయలు ప్రోత్సాహం అందిస్తానని ప్రకటించారు. గొల్లుపాలెంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కోరాడ కష్ణ, పశుసంవర్ధక శాఖా జెడి దామోదర్, వ్యవసాయ శాఖ ఎడి నిర్మలజ్యోతి, టిడిపి మండల అధ్యక్షులు రాపాక అచ్చెం నాయుడు పాల్గొన్నారు.

# తల్లి, చెల్లికి ఆస్తిలో అన్యాయం చేయడమేమిటి

**వైఎస్ జగన్‌ను ప్రశ్నించిన మాజీ మంత్రి పీతల**

అమరావతి: మహిళా లోకాన్ని, ఆస్తి హక్కును అవమానపరిచేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అని మాజీ మంత్రి, ఎపిడబ్ల్యూసిఎఫ్‌సి ఛైర్‌పర్సన్ పీతల సుజాత విమర్శించారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తండ్రి సంపాదనలో దాదాపు రూ.43 వేల కోట్లు కలిగిన జగన్ చట్ట ప్రకారం తల్లికి, చెల్లికి ఇవ్వాల్సిన సమాన వాటాను ఎందుకుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం జగన్ గొడవ కాదని, దేశంలోని మహిళలకు రాజ్యాంగం కల్పించిన ఆస్తి హక్కుపై చేస్తున్న దాడి అని పేర్కొన్నారు. ఆస్తులను
ప్రేమించడం, తల్లిని వేధించడం ఒక పాలసీలా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ఈ రాష్ట్ర ప్రజలకు, మహిళలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

# మక్కజొన్నను మద్దతు ధరలకు కొనాలి

గుంటూరు: మొక్కజొన్న పంటను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతుల వద్ద నుండి కొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, ఆంధప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం కొలనుకొండ జాతీయ రహదారి వద్ద శనివారం ఆంధప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పండించిన రైతులు సరైన మద్దతు రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో రైతాంగం వద్ద మొక్కజొన్న పంటను తక్కువ ధరకు కొనేందుకు ప్రైవేట్ వ్యాపారస్తులు చూస్తున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, క్వింటా
2400 రూపాయలకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని ఆంధప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, నాయకులు బలరాం, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఎం నాగమల్లేశ్వరరావు, పంచకర్ల రంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు.

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్-



దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృథా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృథా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృథాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లనరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

**ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం**

**సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం**

**ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్**

**ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత**



వాషింగ్టన్: యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# యుఎన్ఐ ఆఫస్ స్వాధీనం

**జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు**

**హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.
అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. 1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్ హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం**

టెహ్రాన్: రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ్ం÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..
ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# బ్యాంక్ బంపర్ ఆఫర్..

## అన్నింటికంటే ఎక్కువగా 9.25 శాతం వడ్డీ..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. కొంత కాలంగా ఎన్నో స్పెషల్ స్కీమ్స్ తెస్తూ వీటిపై సాధారణ డిపాజిట్ల కంటే కూడా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. మరి ఇప్పుడు ఒక బ్యాంకు ఇతర చాలా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇంకా ఎక్కువ వడ్డీ వస్తోంది. దీంట్లో ఇప్పుడు రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను వరుసగా పెంచుకుంటూ పోయిన నేపథ్యంలో బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను పెంచి ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతూ కస్టమర్లకు ఉపశమనం కల్పిస్తున్నాయి. 2022 మార్చి నుంచి చూస్తే గతేడాది మే వరకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచి 6.50 శాతానికి చేర్చింది. ఈ క్రమంలోనే బ్యాంకులు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందిస్తూ వస్తున్నాయి. కొన్ని బ్యాంకులేమో స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్ కూడా ప్రారంభించి ఇంకా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. ఇప్పుడు ఒక బ్యాంకు డిపాజిట్లపై అన్నింటికంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ అందిస్తోంది. గరిష్టంగా 9.25 శాతం వడ్డీ ఇస్తుండటం విశేషం. ఈ బ్యాంకు గురించి తెలుసుకుందాం. అదే సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్. రూ. 2 కోట్లకు లోబడిన డిపాజిట్లపై ఈ బ్యాంకులో వడ్డీ రేట్లు ఇప్పుడు చూద్దాం. 2024, మార్చి 1 నుంచి ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు కనిష్టంగా 4 శాతం నుంచి గరిష్టంగా 9.01 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 4.50 శాతం నుంచి అత్యధికంగా 9.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-14 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు ఈ బ్యాంకులో 4 శాతం వడ్డీ వస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.50 శాతం వడ్డీ వస్తోంది. సాధారణంగానే ప్రతి డిపాజిట్‌పైనా సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఆఫర్ చేస్తోందీ బ్యాంకు. 15-45 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు 4.25 శాతం, 46-90 రోజుల పై 4.50 శాతం, 91 రోజుల నుంచి 6 నెలల డిపాజిట్లపై 5 శాతం, 6 నెలల నెలల నుంచి 9 నెలల ఎఫ్‌డీపై 5.50 శాతం వడ్డీ అందుతోంది. 9 నెలల నుంచి ఏడాది లోపు వ్యవధి డిపాజిట్లపై ఈ బ్యాంకులో 6 శాతం వడ్డీ అందుతుండగా.. ఏడాది టెన్యూర్ ఎఫ్‌డీపై 6.85 శాతం వడ్డీ అందుతోంది. ఏడాది నుంచి 15 నెలల ఎఫ్‌డీపై 8.25 శాతం వడ్డీ వస్తోంది. 15 నెలల నుంచి రెండేళ్ల ఎఫ్‌డీపై 8.50 శాతం, రెండేళ్ల నుంచి రెండేళ్ల ఒక రోజు పై 8.60 శాతం వడ్డీ వస్తుండగా.. రెండేళ్ల 2 రోజుల డిపాజిట్‌పై 8.65 శాతం వడ్డీ వస్తుంది. ఇక అత్యధికంగా రెండు సంవత్సరాల ఒక నెల అంటే 25 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ బ్యాంకు ఎక్కువగా జనరల్ సిటిజెన్స్‌కు 9.01 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ వస్తుంది. ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.

**ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.**

# 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్.. ఈ 2 బ్యాంకుల్లో 7.25 శాతం వడ్డీ..

మీరు నెల నెలా చిన్న మొత్తాల్లో డబ్బులు పొదుపు చేయాలనుకుంటున్నారా? బ్యాంక్ ఆఫ్ బరోడా సహా మరో బ్యాంకు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్ స్కీమ్ పై గరిష్ఠ వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. మరి ఇందులో నెలకు రూ. 5 వేలు కడితే మెచ్యూరిటీ తర్వాత ఎంతొస్తుంది? ఓసారి తెలుసుకుందాం. మన దేశంలో సంప్రదాయ పెట్టుబడి మార్గాల్లో నెల నెలా డబ్బులు పొందుపు చేసుకునేందుకు అవకాశం కల్పించే రికరింగ్ డిపాజిట్లు మంచి ప్రజాదరణ పొందాయి. దాదాపు అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. తమకు నచ్చిన విధంగా ఇందులో నెల నెల డబ్బులు జమ చేసుకోవచ్చు. మెచ్యూరిటీ తర్వాత ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునేం దుకు ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. అయితే, మంచి వడ్డీ రేటు కల్పించే బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం ద్వారా అదనపు ప్రయోజనం పొందవచ్చు. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. సాధారణంగా ఆర్‌డీ డిపాజిట్ టెన్యూర్లు ఏడాది నుంచి 10 ఏళ్ల వరకు ఉంటాయి. నెల నెల స్థిరమైన నగదు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇందులో వచ్చే వడ్డీ పై ట్యాక్స్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఈ వడ్డీ ఆదాయం అనేది మీ పన్ను ఆదాయానికి జమ చేయడం జరుగుతుంది. దీని ప్రకారం మీ పన్ను శ్లాబులు నిర్ణయిస్తారు. అయితే, ప్రస్తుతం బ్యాంకులు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్లపై 6.25 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్‌పై గరిష్ఠందా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. దీని ప్రకారం నెలకు రూ.5 వేల చొప్పున జమ చేసుకుంటూ వెళ్తే 7.25 శాతం వడ్డీ రేటుతో.. 3 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత చేతికి



రూ.2,01,474 వరకు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, మీరు జమ చేసే డబ్బుల ఆధారంగానే మీకు వచ్చే రాబడి అనేది ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఎక్కువ మొత్తంలో జమ చేస్తే పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడుతుంది. మరోవైపు.. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ కలిగిన రికరింగ్ డిపాజిట్ ఖాతాలపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. మీరు యాక్సిస్ బ్యాంకులో 3 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుని నెల నెలా రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేసినట్లయితే.. మీకు మెచ్యూరిటీ తర్వాత 7.10 శాతం వడ్డీ రేటుతో మొత్తం కార్పస్ రూ.2,01,002 అందుతాయి.

అలాగే మరో ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ గల ఆర్‌డీ ఖాతాపై 7 శాతం వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ఈ మూడు బ్యాంకుల్లో మీరు నెలకు రూ.5 వేల చొప్పున రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత మీ చేతికి రూ.2,00,688 వరకు అంతే అవకాశం ఉంది.

# సుకన్య సమృద్ధి, సహా ఈ స్కీమ్ 100 శాతం ట్యాక్స్ ఫ్రీ..

మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆదా చేసుకోవాలని భావిస్తున్నారా? అయితే, ఇది మీకోసమే. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సహా మరో పథకం పూర్తిగా 100 శాతం ట్యాక్స్ ఫ్రీ. అంటే మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టక్కర్లేదు. వీటికి స్టేటస్ కల్పించింది కేంద్ర ప్రభుత్వం. 3 రకాలుగా ఏ విధంగా బెనిఫిట్స్ ఉంటాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ప్రస్తుత ఆర్థిక ఏడాదికి సంబంధించి పన్ను ఆదా పెట్టుబడులు చేసేందుకు మార్చి 31, 2024 వరకు మాత్రమే అవకాశం ఉంది. పాత పన్ను విధానంలోనే కొనసాగాలను భావిస్తున్న వారికి ఇది చాలా కీలకమైన అంశంగా చెప్పవచ్చు. పాత పన్ను విధానం ఎంచుకున్న వారు పన్ను ఆదా పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. వాటి ద్వారా ట్యాక్స్ ఆదా చేసుకోవచ్చు. అయితే, ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా రకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. అయితే, అన్నింటిలో పూర్తి స్థాయిలో పన్ను ఆదా చేసుకోవడం అనేది కుదరదు. పెట్టుబడులు ప్రారంభించినప్పుడు మినహాయింపులు లభించినా వాటిపై వచ్చే వడ్డీ ఆదాయం, మెచ్యూరిటీ అమౌంట్ పై ట్యాక్స్ కట్టాల్సి రావచ్చు. అలాగే పెట్టుబడి పెట్టే పద కాల్లోని లాక్ ఇన్ పీరియడ్, ప్రీ మెచ్యూర్ విత్



డ్రా రూల్స్, వడ్డీపై పన్ను, మెచ్యూరిటీ అమౌంట్ వంటివి చూసుకోవాల్సి ఉంటుంది. పన్ను పరిధిలోకి వచ్చే రిటర్న్ మీ ఆదాయంతో కలిసి అధిక పన్ను శ్లాబుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుం ది. ఇలాంటి సమయంలో ట్యాక్స్ ఫ్రీ పెట్టుబ డులు చేయడం మంచిది. 100 శాతం ట్యాక్స్ ఫ్రీ అందిస్తున్న 3 పథకాలు అందుబాటు లో ఉన్నాయి. వీటికి స్టేటస్ కల్పిస్తోంది కేంద్ర సర్కార్. అంటే పెట్టిన పెట్టుబడి, దానిపై వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ మూడింటికి ఎలాంటి ట్యాక్స్ అనేది ఉండదు. పూర్తిగా ట్యాక్స్ ఫ్రీ. అంటే వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టాల్సిన పని లేదు. అవే సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్. వాటి గురించి మనం తెలుసు కుందాం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొంద వచ్చు. అలాగే ఈ స్కీమ్ కేటగిరీ లోకి వస్తుంది. దీంతో ఇన్వెస్టర్ తమ పెట్టుబడి అమౌంట్ పై ట్యాక్స్ క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే పెట్టుబడిపై వచ్చే వడ్డీ ఆదాయంపై ఎలాంటి ట్యాక్స్ ఉండదు. దీంతో పాటు మెచ్యూరిటీపైనా ట్యాక్స్ అనేది వర్తించదు. అలాగే కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి రిస్క్ అనేది ఉండదు. ప్రస్తుతం ఈ స్కీమ్ లో 7.1 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది కేంద్రం. దీర్ఘకాలంలో ఈ స్కీమ్ ద్వారా కోటికిపైగా జమ చేసుకునే వీలుంటుంది. ఇందులో గరిష్ఠంగా ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. బేటీ బచావో, బేటీ పడావో స్కీమ్ లో భాగంగా ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. 10 ఏళ్లలోపు బాలికల పేరుపై ఈ ఖాతా తెరవవచ్చు. ఇందులో ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం ఇందులో వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. దీని లాకిన్ పీరియడ్ 21 ఏళ్లుగా ఉంటుంది. అంటే కుమార్తె పెళ్లి నాటికి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే వీలుంటుంది. ఈ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంది. పెట్టు బడిపై పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ పైనా ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఉద్యోగులు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సిస్టమ్‌లో నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. తమ నెలవారి వేతనం నుంచి 12 శాతం చొప్పున ఈపీఎఫ్ లో జమ చేయాలి. అంతే సమానంగా కంపెనీలు సైతం ఈపీఎఫ్ కు జమ చేస్తాయి. ఉద్యోగి కంట్రిబ్యూ షన్ అనేది సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తుంది. అంటే గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపు పొందవచ్చు. అలాగే ఈపీఎఫ్ కి ఎక్కువ కంట్రిబ్యూట్ చేయాలను కుంటే వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ ఎంచు కోవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఉద్యోగి రిటైర్మెంట్ వరకు లాకిన్ పీరియడ్ అనేది ఉంటుంది. ఈపీఎఫ్ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంటుంది. అయితే, 2021-22 ఆర్థిక ఏడాది నుంచి కొత్త రూల్స్ అమలులోకి వచ్చాయి. ఒక ఏడాదిలో ఈపీఎఫ్, వీపీఎఫ్ కి చేసే కంట్రిబ్యూషన్ రూ.2.5 లక్షలు దాటితే దానిపై వచ్చే వడ్డీకి ట్యాక్స్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. మరోవైపు.. 2020-21 నుంచి ఈపీఎఫ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్, సూపర్ యాన్యూవేషన్ ఫండ్స్ వార్షిక ఫండ్ రూ.7.5 లక్షలు దాటితే వడ్డీపై ట్యాక్స్ పడుతుంది.

# అడపాదడపా ఉపవాసంతో గుండెపోటు మరణాల ముప్పు!



ఉపవాసం ఆరోగ్యానికి మంచిందని, ముఖ్యంగా బరువు తగ్గడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అంటారు. బరువు తగ్గించేందుకు చేసే ఉపవాసం ప్రతీ రోజూ 8 గంటల విరామ వ్యవధితో 16 గంటల పాటు ఉపవాసం చేస్తుంటారు. రాత్రి 8 నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎటువంటి ఆహారం తీసుకోరు. ప్రస్తుతం ఈ విధానం చాలా పాపులర్ అయ్యింది. ఈ అడపాదడపా ఫాస్టింగ్ వల్ల ముప్పు ఉందని చెబుతోంది. బరువు తగ్గడానికి అనుసరించే అడపాదడపా ఉపవాసం సురక్షితమేనా? అంటే కాదని అంటోంది తాజా అధ్యయనం ఒకటి. భోజన సమయాలను రోజుకు కేవలం ఎనిమిది గంటల వ్యవధికి పరిమితం చేయడం వల్ల గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం 91% పెరుగుతుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం పేర్కొంది. సోమవారం ప్రచురించిన అధ్యయన ఫలితాల ప్రకారం.. శాస్త్రవేత్తలు స్టడీ ప్రోటోకాల్ వివరాల గురించి ఊహాగానాలు చేశారు. నివేదిక విడుదలకు విడుదలకు ముందు ఇతర నిపుణులను సమీక్షించినట్టు ఏహెచ్ఏ పేర్కొంది. బరువు తగ్గడానికి ఉద్దేశించిన జీవనశైలిలో అడపాదడపా ఉపవాసం ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. కొత్త తరం ఔషధాలు సైతం బరువు తగ్గడానికి సహకరిస్తాయనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఉపవాసం గుండెపోటు మరణాలకు దారితీస్తుందనే అధ్యయన నివేదికపై కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాలపరిమితితో కూడిన ఆహారం క్యాలరీలను తగ్గించే సాధనంగా ప్రసిద్ధి చెందింది అని యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లోని హ్యూమన్ మెటబాలిజం ఎమెరిటస్ ప్రొఫెసర్ కీత్ ఫ్రాయిన్ తెలిపారు. 'ఈ విధానం ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.. కానీ ఈ ఫలితాలు చాలా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు' అని వ్యాఖ్యానించారు. షాంఘై జియావో టోంగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన విక్టర్ జాంగ్ నేతృత్వంలోని పరిశోధకులు.. అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌కు చెందిన నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వేలో పాల్గొన్న సుమారు 20,000 మంది డేటాను విశ్లేషించారు. ఈ అధ్యయనం 2003 నుంచి 2019 వరకు మరణాల డేటా, సర్వేలోని అంశాలకు సమాధానాలను పరిశీలించింది. రెండు రోజుల కిందట ఏం తిన్నారనేది తెలుసుకోడానికి ప్రశ్నావళిలో భాగం చేశారు. అయితే, ఇందులో లోపాలకు అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అధ్యయనంలో పాల్గొన్నవారిలో సగం మంది పురుషులు కాగా.. వారి సగటు వయస్సు 48 ఏళ్లు. 'అడపాదడపా ఉపవాసాన్ని ఎంతకాలం కొనసాగించారనేది స్పష్టంగా తెలియలేదు.. అయినప్పటికీ వారు దానిని అనుసరించారని పరిశోధకులు భావించారు' జాంగ్ తెలిపారు. 'ఉపవాసం పాటించినవారిలో అధిక బీఎంఐ, ఆహార అభద్రత కలిగిన యువకులే ఎక్కువగా ఉన్నారు... స్వీయ నివేదికల ఆధారంగా వారికి రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తక్కువగా ఉంది... డేటా విశ్లేషణలో అన్ని అంశాలను మేము నియంత్రించాం.. అయితే ఆహారం తీసుకునే వ్యవధిని 8 గంటలకు పరిమితం చేయడం, గుండెపోటు మరణాల మధ్య సానుకూల సంబంధం ఉంది' అని జాంగ్ చెప్పారు.

# పతంజలి ప్రకటనలపై సుప్రీంకోర్టు సీరియస్.. బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసు

కరోనా కట్టడిలో ఆధునిక వైద్యం విఫలమైందని, అదో పనికిమాలిందంటూ యోగా గురు రాందేవ్ మూడేళ్ల కిందట చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయితే, ఆధునిక వైద్యంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు రూ.1,000 కోట్ల పరువు నష్టం చెల్లించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అల్లోపతిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఆయనపై కేసు దాఖలు చేయగా.. ప్రస్తుతం సుప్రీంకోర్టు దీనిపై విచారణ సాగిస్తుంది. ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్‌కి చెందిన పతంజలి సంస్థ వ్యాపార ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొంటూ బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసింది. న్యాయస్థానం ముందు విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. పతంజలి ఆయుర్వేదం, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణన్ ధిక్కార చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయనందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొంది. యోగా గురువు రాందేవ్, బాలకృష్ణన్‌లు తమ ముందు హాజరుకావాలని, కంపెనీ ఉత్పత్తుల ప్రకటనలు, వాటి ఔషధ ప్రభావానికి సంబంధించిన ధిక్కార చర్యలపై స్పందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వ్యాక్సినేషన్ డ్రైవ్, ఆధునిక ఔషధాలకు వ్యతిరేకంగా రామ్‌దేవ్ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పతంజలి వ్యవస్థాపకుడిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నవంబర్ 2023లో పతంజలి ఆయుర్వేద్ తన ప్రకటనలలో 'తప్పుడు' వాదనలు చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. అటువంటి పద్ధతులను ఆశ్రయించినందుకు ఆ సంస్థకు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. 'పతంజలి ఆయుర్వేదం అన్ని తప్పుడు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు తక్షణమే నిలిపివేయాలి.. ఈ కోర్టు అటువంటి ఉల్లంఘనలను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది.. ఒక నిర్దిష్టమైన వ్యాధిని నయం చేయగలదని తప్పుడు ప్రకటన చేసిన ప్రతి ఉత్పత్తిపై రూ. 1 కోటి వరకు జరిమానా విధించడాన్ని పరిశీలిస్తాం' అని ధర్మాసనం తేల్చిచెప్పింది. కాగా, కరోనా వైరస్ కట్టడిలో ఆధునిక వైద్యం



విఫలమైందని, అదో పనికిమాలిందంటూ బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. ఐఎంఏ సైతం ఆయనపై రూ.1,000 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, వివరణ ఇచ్చారు.. తాను ఉద్దేశపూర్వకంగా అలా అనలేదు, వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌ను చదివి వినిపించానని తప్పించుకునే ప్రయత్నం చేశారు.

# ఒకేసారి రెండు వైమానిక దాడులు చేపట్టిన పాకిస్థాన్..

పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఒకేసారి 2 ప్రాంతాల్లో ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించింది. పాకిస్థాన్ భూభాగంలో జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా ఈ ఎయిర్ స్ట్రైక్స్‌కు దిగింది. ఈ ఘటనలో మహిళలు, చిన్నారులు 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పాక్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. ఈ క్రమంలోనే పాక్ వైమానిక దాడులకు దిగడం గమనార్హం. తాలిబన్ల ఆక్రమణలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ విరుచుకుపడింది. వైమానిక దాడులతో ఆఫ్ఘన్ భూభాగాన్ని వణికించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై ఎయిర్ స్ట్రైక్స్ చేసిన పాక్.. మొత్తం 8 మందిని బలి తీసుకుంది. ఇందులో ఐదుగురు మహిళలు కాగా.. మరో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల విషయాన్ని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తమ భూభాగంలోకి చొచ్చుకువచ్చి దాడులు చేయడాన్ని.. తమ దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించ౯డాన్ని తీవ్రంగా ఖండించింది. అయితే గత కొన్ని రోజులుగా పాకిస్థాన్‌లో జరుగుతున్న ఆత్మాహుతి దాడులకు ప్రతీకారంగానే ఆఫ్ఘనిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు పాకిస్థాన్ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులకు తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తోందనే కారణంతో అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ సోమవారం ఈ వైమానిక దాడులు చేసింది. మొత్తం రెండు దాడుల్లో ముగ్గురు పిల్లలు సహా ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్యను తాలిబన్ ప్రతినిధి జబియుల్లా ముజాహిద్ ఖండిస్తూ.. తమ దేశ సార్వభౌమత్వాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇస్లామిక్ ఎమరేట్ ఆఫ్ అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం విషయంలో ఏమాత్రం రాజీ పడదని.. పాకిస్థాన్ స్వదేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయలేక తమను నిందించడం కరెక్ట్ కాదని జబియుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. పాక్ ప్రభుత్వంలోనే అసమర్థత నెలకొందని.. ఇలాంటి వైమానిక దాడులకు తీవ్ర పరిణామాలు ఉంటాయని.. వాటిని అదుపుచేయడం పాక్ వల్ల కాదని జబియుల్లా ముజాహిద్ హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తూర్పు ప్రావిన్స్‌లోని ఖోస్ట్, పాక్టిక ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పాకిస్థాన్ రెండు ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఇక ఇప్పటికే పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. తాజాగా పాక్ వైమానిక దాడులు చేయడం రెండు దేశాల మధ్య మరింత తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అయితే ఈ ఎయిర్ స్ట్రైక్స్‌పై ఇప్పటివరకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. మూడు రోజుల క్రితం పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో భారీ ఆత్మాహుతి దాడి చోటు చేసుకుంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ఏడుగురు సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ఆ భద్రతా సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించిన సందర్భంగా పాక్ అధ్యక్షుడు ఆసీఫ్ అలీ జర్దారీ స్పందించారు. ఈ ఆత్మాహుతి దాడిలో అమరులైన తమ దేశ వీరుల త్యాగాలు వృథాగా పోవని.. ఖచ్చితంగా ప్రతీకారం ఉంటుందని ఆసీఫ్ అలీ జర్దారీ ప్రతిజ్ఞ చేశారు. టీటీపీ ఉగ్రవాదులే ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు పాక్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఈ టీటీపీ ఉగ్రవాద సంస్థను ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచే నడిపిస్తున్నారని పాక్ భావిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడింది.

# ప్రపంచంలోనే పొడవైన దోశ ఇది..

దోశలతో దక్షిణ భారతీయులకు విడదీయరాని అనుబంధం ఉంది. ముఖ్యంగా తెలుగు వారికి మరింత ఇష్టమైన అల్పాహారం ఇది. దోశ అంటే గుండ్రని ఆకారం ఉంటుంది. కానీ, ఓ హోటల్ ఏకంగా 100 అడుగుల కంటే ఎక్కువ దోశను తయారుచేసింది. భారతీయులు ముఖ్యంగా దక్షిణాది అల్పాహారంలో దోశకు ప్రత్యేక స్థానం ఉంది. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. వీటిల్లో పేపర్ దోశ నుంచి పన్నీర్ దోశ ఇలా 100 వరకూ వైరైటీలు ఉన్నాయి. పెనంపై నెయ్యి వేసి కాల్చిన దోశను పల్లీ చట్నీ లేదా కొబ్బరి చట్నీతో తింటే ఆహా ఆ రుచి అమోఘం. ఇదిలా ఉండగా, ఓ హోటల్ భారీ దోశను తయారుచేయగా.. దానికి గిన్నిస్ రికార్డుల్లో చోటుదక్కింది. బెంగళూరులోని ప్రముఖ సంస్థ ఎంటీఆర్ ఫుడ్స్ 123 అడుగుల పొడవైన అతిభారీ దోశను తయారుచేసింది. తమ సంస్థ ఏర్పడి 100 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ భారీ దోశను రూపొందించడం విశేషం. మొత్తం 75 మంది చెఫ్‌లు ఈ దోశ తయారీలో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ ప్రపంచంలోనే అతి పెద్ద దోశ పొడవు 54 అడుగులు. ప్రస్తుతం ఎంటీఆర్ దానికి రెట్టింపులో దోశను తయారు చేసింది. ఈ దోశ తయారీకి చెఫ్ రెగి మాథ్యూ నాయకత్వం వహించారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒక చారిత్రాత్మక మైలురాయిని ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉంది.. 123.03 అడుగుల పొడవైన దోశను తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ సాధించి 100వ వార్షికోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటున్నాం! మార్చి 15, 2024న బెంగళూరులోని ఎంటీఆర్ ఫ్యాక్టరీలో ఈ స్మారక విజయం జరిగింది.. దోశ తయారీలో పాల్గొన్న ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ధన్యావాదాలు.. రుచి, రికార్డులను బద్దలుకొట్టిన శతాబ్దపు సంప్రదాయం ఇది' అని క్యాప్షన్ పెట్టాడు.

# ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఫుడ్స్..!



రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతుండటం కలకలం రేపుతోంది. ప్రస్తుతం మళ్లీ జేఎన్.1 వేరియంట్ రూపంలో వైరస్ విస్తరిస్తుండటం గుబులు రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో మనం అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. పబ్లిక్ ఏరియాలో మాస్క్ ధరించడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, సామాజిక దూరం పాటిస్తే.. కరోనా మహమ్మారి నుంచి దూరంగా ఉండొచ్చు. కొవిడ్ నుంచి రక్షణ పొందడానికి.. రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఊపరితిత్తుల ఆరోగ్యాన్ని రక్షించే.. ఆహారంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఊపితితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాల గురించి డాక్టర్ అక్షత్ చద్దా మనకు వివరించారు.

యాపిల్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయని జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం స్పష్టం చేసింది. యాపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.



ఉసిరిలో టానిన్లు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, గాలిక్ యాసిడ్,విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీనిలో యాంటీఇన్ ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఇవి ఊపిరితిత్తులలో వాపును నివారిస్తాయి.

బీట్‌రూట్, బ్రోకలీ.. బీట్‌రూట్ మీ ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఉత్తమమైన వెజిటెబలు. యూరోపియన్ రెస్పిరేటరీ జర్నల్‌లో ప్రచు రించిన అధ్యయనం ప్రకారం.. ఊపరితిత్తుల సమస్య ఉన్నవారిలో ఫిట్‌నెస్‌ను మెరుగుపరు స్తాయని పేర్కొంది. బ్రకోలీ లో విటమిన్ సి ఉంటుం ది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. బ్రకోలీలో లభించే అణువులు ఊపిరితిత్తులను వైరల్ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందని లండన్‌లోని ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్స్టిట్యూట్ పరిశోధకులు స్పష్టం చేశారు.



# నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టేయండి..!







జాజికాయ మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ.. దీని గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. దీన్ని బిర్యానీ, నాన్‌వెజ్ కూరలు, స్వీట్స్, కేక్స్‌లో వేస్తే.. ఎక్స్‌ట్రా టేస్ట్, మంచి సువాసన తీసుకొస్తుంది. ఇది ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. జాజికాయలో జాజికాయలో ఫైబర్, థియామిన్, విటమిన్ బి 6, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో మిరిస్టిసిన్, మేస్‌లిగ్నన్ అనే పదార్థాలు శక్తిమంతమైన పదార్థాలు ఉంటాయి. ఆయుర్వేదంలోనూ అనేక వ్యాధుల చికిత్సలో వాడుతుంటారు. ఆయుర్వేదం డయేరియా, వాంతులు, పొట్టనొప్పి, గ్యాస్ సమస్యలతోపాటు నిద్రలేమి, మూత్రపిండ సమస్యల చికిత్సలో దీన్ని వాడుతుంటారు.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. జాజికాయలో యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది. ఆర్థరైటిస్‌తో సహా వివిధ దీర్ఘకాలిక పరిస్థితులలో వాపు కారణంగా అనేక సమస్యలు ఎదురవుతాయి. జాజికాయ శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ ప్రతిస్పందనలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించి.. క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది.. బ్యాక్టీరియా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. జాజికాయ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఇన్ఫక్షన్ల నయం అవుతాయి. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తుంది.

పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది.. జాజికాయలో న్యాచురల్ అనాల్జేసిక్ గుణాలు ఉంటాయి. జాజికాయలో మిరిస్టిసిన్, ఎలిమిసిన్ వంటి సమ్మేళనాలు.. నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయని అధ్యయనాలు పేర్కొన్నాయి.

ప్రశాంతమైన నిద్ర అందిస్తుంది.. ప్రస్తుతం ఒత్తిడి, డిజిటల్ స్క్రీన్‌ల వాడకం ఎక్కువకావటం వంటి కారణాల వల్ల చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. మీరూ నిద్రలేమి కారణంగా బాధపడు తుంటే.. జాజికాయ గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. జాజికాయలోని మిరిస్టిసిన్ అనే పదార్థం ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. రోజూ రాత్రి వేడి పాలలో చిటికెడు జాజికాయ పొడి వేసుకుని తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది.

మగవారికి మేలు చేస్తుంది.. బలహీనమైన లైంగిక సామర్థ్యం, ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడే మగవారికి జాజికాయ ఔషధంలా పనిచేస్తుంది. ఇది లైంగిక ప్రేరేపణను మేరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. సెక్స్ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా వీర్యకణాలను వృద్ధి చేయడంలో సాయపడుతుంది. పురుషుల్లో ఏర్పడే నపుంసకత్వం, శీఘ్ర స్ఖలనం వంటి లైంగిక సమస్యలను దూరం చేస్తుంది.ఇది పురుషుల్లో లైంగిక శక్తిని పెంచి శుక్రకణాల వృద్ధికి తోడ్పడుతుంది. జాజికాయలోని మిరిస్టిసిన్- మెదడు చురుకుదనాన్ని పెంచడంతోపాటు అల్జీమర్స్, డిప్రెషన్‌లను తగ్గిస్తుందని పరిశోధనలూ చెబుతున్నాయి.

# ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచే.. డ్రైఫ్రూట్స్..!



మీ ఎముకలును ఆరోగ్యంగా, బలంగా ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి కాల్షియం చాలా ముఖ్యం. కాల్షియం రిచ్ డ్రై ఫ్రూట్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం. ఎముకలు బలహీనపడితే ఏ పని చేయాడానికీ శరీరం సహకరించదు, బాడీ బలహీనంగా మారుతుంది. చెడు ఆహర అలవాట్లు, జీవనశైలి మార్పులు, నిశ్చల జీవనశైలి కారణంగా.. ఎముక సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వెన్నునొప్పి, కాళ్ల నొప్పులు, మణికట్టు నొప్పి, వేళ్ల నొప్పులు.. వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. ఎముకలు బలంగా ఉండాలంటే.. కాల్షియం చాలాముఖ్యం. చాలామందికి కాల్షియం అనగానే.. పాలు మాత్రమే గుర్తుకు వస్తాయి. అయితే, ప్లాంట్ బేస్డ్ ఆహారం, డ్రై ఫ్రూట్స్, నట్స్‌లోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పెద్దవారు రోజుకు







బాదం.. బాదంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, 28 గ్రాముల బాదంలో 76 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. బాదంలో మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, లాంటి మినరల్స్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ప్రొటీన్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో రాగి, మాంగనీస్ కూడా అధికంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన బాదం తీసుకుంటే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

అంజీర్.. అంజీర్ పోషకాల స్టోర్ హౌస్. అంజీర్ పండ్లలో 100 గ్రాములకు 55 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. దీనిలో డైటరీ ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంజీర్‌లో ఉండే ఐరన్.. రక్తలేమిని దూరం చేస్తుంది. కాల్షియం లోపం కారణంగా బాధపడేవారు.. రాత్రిపూట అంజీర్‌ను నీళ్లలో నానబెట్టి ఉదయం తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు.

నువ్వులు..నువ్వులలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. దీనిలో 100 గ్రాములకు 989 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. వీటిలో కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి బలమైన ఎముకల అభివృద్ధికి తోడ్పడతాయి. వీటిలోని మోనో అసంతృప్త కొవ్వులు మెదడు అభివృద్ధికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

హాజెల్‌నట్స్.. హాజెల్‌నట్స్ దాదాపు 114 కాల్షియం ఉంటుంది. దీనితో పాటు.. విటమిన్ సమృద్ధిగా ఉంటాయి. రాగి, మాంగనీస్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లు, ఫాస్ఫరస్ కూడా అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచుతాయి.

జీడిపప్పు.. జీడిపప్పులో దాదాపు 57.20 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. దీనిలో ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. జీడిపప్పు బరువు తగ్గడానికి, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.



# పీరియడ్స్ వస్తాయంటే.. భయం.. భయం

మెనోఫోబియా అంటే పీరియడ్ ఫోబియా. అమ్మాయిలలో, మహిళలలో నెలసరి పట్ల భయం, ఆందోళన ఉంటే దాన్ని మెనోఫోబియా అంటారు. మెనో అంటే రుతుక్రమం, ఫోబియా అంటే భయం. దీనిలో పీరియడ్స్ వస్తున్నాయంటే తీవ్రమైన ఒత్తిడి, బాధ, ఆందోళన, ఎగవేత ప్రవర్తనలు ఉంటాయి. మెనోఫోబియా కారణాలు ఒక్కో వ్యక్తికీ.. ఒక్కోలా ఉంటాయి. కొంతమంది మహిళలకు బాధాకరమైన పీరియడ్స్ ఉండొచ్చు. రుతుక్రమానికి సంబంధించిన సాంస్కృతిక నిషేధాలు ఉండొచ్చు. ఈ అనుభవాలు పీరియడ్స్ అంటే భయం, ఆందో ళనకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. . ఇది కాకుండా, సామాజిక కళంకం, విద్య లేకపోవడం, రుతు స్రావం గురించి అపోహలు కూడా వీటికి కారణం కావచ్చు.

మెనోఫోబియా లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన ఆందోళన, పీరియడ్స్ ముందు, పీరియడ్స్‌లో ఆందోళన, ఎక్కువగా ఆలోచించడం., అధిక ఋతుస్రావం, కండరాల ఒత్తిడి, విపరీతమైన వణుకు, విపరీతమైన చెమట, భావోద్వేగాలను నియంత్రించడంలో ఇబ్బంది, పీరియడ్ వస్తువులను చూసి ఆందోళన చెందుతారు, పీరియడ్స్ సమయంలో స్కూల్‌కు, ఆఫీస్‌కు వెళ్లడం మానేయడం, నెలసరి గురించి చింత, శ్వాస ఆడకపోవటం.

# ఆడవారు ప్రేమించిన వారికోసం..





స్త్రీలు సాధారణంగా మృదు స్వభావులు. తాము ప్రేమించిన వారికోసం ఏమైనా చేస్తారు. అంతేకాకుండా వారికి సంబంధించిన పర్సనల్ విషయాలను కూడా వారితోనే పంచుకోవాలనుకుంటారు. వేరేవారితో చెప్పుకోవడానికి ఇబ్బందిపడినప్పటికీ ప్రేమించిన వారితో షేర్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు.

బాధపెట్టినప్పుడు.. ఇబ్బంది పెట్టినప్పుడు కోప్పడినప్పుడు, మాటలు అన్నప్పుడు, శారీరకంగా దాడిచేసినప్పుడు ఎక్కువగా ఇబ్బంది పడతారు. సహిస్తారు. కానీ, వెంటనే వదిలేయడం వారికి ఇష్టం ఉండదు

టైమ్ స్పెండ్ చేయడం.. ఆడవారు వారు ఇష్టపడే మగవారితో క్వాలిటీ టైమ్ స్పెండ్ చేయడానికి ట్రై చేస్తారు. వారితో కలిసి మంచి ప్లేస్‌కి వెళ్ళడం, డేట్ చేయడం, సినిమాకి వెళ్ళడం ఇలా ఏదైనా వారితో గడపడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతారు. కలిసి సమయాన్ని గడిపితే మానసిక బంధాన్ని బలపరుస్తుందని నమ్ముతారు.

ఫిజికల్‌గా.. అదే విధంగా తమకు నచ్చిన మగవారితో ఫిజికల్‌గా దగ్గరవ్వాలని కోరుకుంటారు. వేరేవారు వారిని ముట్టుకోవడానికి కూడా ఇష్టపడరు. ఎప్పుడు కూడా ఇష్టపడే మగవారిని కౌగిలించుకోవాలని వారి సాంగత్యంలో సేద తీరాలని కోరుకుంటారు. అంతే కానీ, ఏదో తప్పుడు ఉద్దేశ్యంతో మాత్రం కాదు.



సపోర్ట్‌గా ఉండడం.. అదే విధంగా మగవారు బాధలో ఉన్నప్పుడు వారికి కచ్చితంగా సపోర్ట్ చేస్తారు. వారి కష్టాలను విని పంచుకోవడం, వారికి ఓదార్పునివ్వడం ఇలా వారికి తోచిన సాయాన్ని చేయడానికి ఎప్పుడు కూడా రెడీగా ఉంటారు. ఎవరు నమ్మినా, నమ్మకపోయినా తాము ప్రేమించిన వారు లైఫ్‌లో సక్సెస్ అవుతారని బలంగా నమ్ముతారు.

చివరిగా.. ఓ అమ్మాయి ప్రేమించిందంటే వారు వెనుక ముందు చూడకుండా ప్రతి విషయంలోనూ మగవారిని నమ్ముతారు. వారే తమ లోకంగా బతుకుతారు. ఎలాంటి ఆనందం, బాధ వచ్చిన వారితోనే పంచుకుంటారు. వారి కళ్ళల్లో వేయి వత్తులు వేసుకుని ప్రేమికుడి కోసం ఎదురుచూస్తుంటారు.



# ఈ సూప్ తాగితే బరువు తగ్గడం పక్కా..



బరువు తగ్గాలంటే చాలా వరకూ కార్బోహైడ్రేట్స్ తగ్గించాలి. వీటి బదులు ఫైబర్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉండాలి. అందులో భాగంగా రాగి చికెన్ సూప్ ట్రై చేయండి. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. చేయడం కూడా ఈజీనే. రెగ్యులర్‌గా చేసుకుని తాగితే చాలా వరకూ బరువు తగ్గుతారు. మరి ప్రాసెస్ ఏంటో చూద్దామా..

రాగులు.. రాగుల్లో ఎక్కువగా ఐరన్, ఫైబర్ ఉంటుంది. అందుకే వీటిని వెజిటేబుల్స్, చికెన్ కలిపి తీసుకుంటే ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజాలు అందుతాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. మరి ఈ సూప్ తయారు చేసేందుకు ఏం కావాలి.. ఎలా తయారు చేయాలో తెలుసుకోండి.




కావాల్సిన పదార్థాలు, రాగి పిండి 2 చెంచాలు, చికెన్ బోన్ లెస్ 100 గ్రాములు, క్యారెట్ 1 సన్న తరుగు, బీన్స్ 10 తరుగు, బ్రకోలీ లేదా కాలీ ఫ్లవర్ తరుగు పావు కప్పు, శనగలు లేదా స్వీట్ కార్న్ పావు కప్పు, పచ్చిమిర్చి తరుగు 2, అల్లం ఓ అంగుళం వెల్లుల్లి రెబ్బలు 10, కూరగాయలు ఉడికించిన నీరు 2 కప్పులు, కొత్తిమీర తరుగు కొద్దిగా, ఉల్లిపాయ 1 తరుగు, పసుపు చిటికెడు ఉప్పు తగినంత.. మిరియాల పొడి తగినంత, వెన్న 1 చెంచా,

తయారీ విధానం.. ముందుగా చికెన్‌ని కడిగి చిన్నముక్కలుగా కట్ చేయాలి. కూరగాయల్ని కొద్దిగా ఉప్పు వేసి మరిగించి నీటిని వడకట్టి పక్కనపెట్టండి. పాన్ తీసుకుని బటర్ వేసి వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. తర్వాత ఉల్లిపాయలు బంగారు గోధుమ రంగు వచ్చేవరకూ ఫ్రై చేసి ఉడికించిన కూరగాయలు, చికెన్ వేసి పసుపు పొడితో వేయించాలి. ఫ్రై అయ్యాక కూరగాయలు ఉడికించిన నీరు, మరో 4 కప్పుల నీరు, ఉప్పు వేసి మరిగించాలి. మరుగుతుండగానే మరో కప్పులో నీరు పోసి రాగిపిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. ఇప్పుడు మరుగుతున్న కూరగాయల నీటిలో వేసి మరిగించాలి. మంట సిమ్‌లో పెట్టాలి. లేకపోతే త్వరగా రాగిపిండి గడ్డకడుతుంది. కూరగాయలు, చికెన్ ముక్కలు ఉడికాయనుకున్నాక ఉప్పు సరిచూసి మిరియాల పొడి , కొత్తిమీర వేయడమే.



బరువు తగ్గడం.. రాగి అనేది గ్లూటెన్ రహిత ధాన్యం. ఇందులో ఫైబర్, ఐరన్, ఖనిజాలు, విటమిన్ సి సహా విటమిన్స్ ఉన్నాయి. ఇవి పోషకాహార లోపాన్ని తగ్గిస్తాయి. ఇది రాత్రుళ్ళు తీసుకుంటే మరీ మంచిది నిద్ర బాగా పడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతారు.




# దురంధర్ -2 కు మంచి రెస్పాన్స్



దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది.





## మణిరత్నం..రహమాన్ కాంబో

సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.

## సర్కే చునార్ తేరి సర్కే' పాట వివాదం

నోరా ఫతేహిపై ముస్లిం సంస్థ ఫత్వా జారీకన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే.



అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.









# అట్టహాసంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు

ఉగాది రోజు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం

తారల రాకతో పులకించిన చిత్రసీమ

ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ సినీ అవార్డులు వేడుక అంగరంగ వైభవంగా సాగింది. చిత్రసీమ మొత్తం తరలిరావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ఏర్పాటు చేసి రెండేళ్లుగా ఘనంగా ప్రదానం చేస్తోంది. ఉగాది అనగానే గతంలో తెలుగు ప్రేక్షకులు.. చిత్రసీమ సినీ పురస్కారాల పండగని గుర్తు చేసుకొనేది. పలు కారణాలతో మధ్యలో పద్నాలుగేళ్లపాటు ఈ పురస్కారాలకు నోచుకోలేకపోయింది తెలుగు సినిమా. గతేడాది నుంచి సినిమా రంగంలోని ప్రతిభకు పట్టం కడుతూ... ఉత్తమ చిత్రాల రూపకల్పన కోసం ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ప్రదానం చేస్తోంది. గత ఆనవాయితీ మేరకే ఈసారి ఉగాది సందర్భంగానే గద్దర్ సినీ పురస్కారోత్సవం - 2025 వేడుకని నిర్వహించడం విశేషం. తెలుగు సంవత్సరాది రోజున... పురస్కారాల్ని చేతపట్టి సినీ తారలు, సాంకేతిక బృందాలు, దర్శక నిర్మాతలు మురిసిపోయారు. దక్షిణాది తారలతోపాటు... హిందీ తారలూ ఈ వేడుకలో పాల్గొని ప్రధాన ఆకర్షణగా నిలిచారు.సాంస్కృతిక కార్యక్రమాలు, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుక ఆద్యంతం సందడిగా సాగింది. అలనాటి తారలు సావిత్రి, శ్రీదేవి, సౌందర్య తదితరుల్ని గుర్తు చేస్తూ... కథానాయిక నిధి అగర్వాల్ వేదికపై చేసిన నృత్యాలు, గాయని మంగ్లీ ఆటాపాట, 'నాగబంధం'లోని నమోరే పాటకు నభా నటేశ్, దక్ష నాగర్కర్ నృత్యాలు, దేవిశ్రీప్రసాద్ హుషారెత్తించేలా పాడిన పాటలు, ఆయన మార్క్ సంగీత ప్రదర్శనలు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగుసినీ తారలు, పురస్కార గ్రహీతలతోపాటు హిందీ నుంచి వచ్చిన మాధురీ దీక్షిత్, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ సందడితో వేడుక కళకళలాడింది.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్.డి.సి ఎండీ సీహెచ్ ప్రియాంక తదితరులు విజేతలకు పురస్కారాల్ని ప్రదానం చేశారు. సాయిప్రసాద్ (తండ్రి రమేశ్ ప్రసాద్ బదులుగా, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు), సుద్దాల అశోక్ తేజ (సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు), అశ్వినీ దత్ (నాగిరెడ్డి చక్రపాణి అవార్డు), కమల్‌హాసన్ (సింగీతం శ్రీనివాసరావుకు బదులుగా, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు) దక్కించుకున్నారు. సిఎంరేవంత్‌రెడ్డి, రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరిస్తున్న నాగచైతన్య, రష్మిక ఉత్తమ నటి పురస్కారం అందుకోవడానికి వేదికపైకి వచ్చిన రష్మిక మందన్నని 'మా ఊరి కోడలు...' అంటూ యాంకర్ సుమకి పరిచయం చేశారు రేవంత్‌రెడ్డి. పురస్కారం అందుకున్న అనంతరం రష్మిక మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న ఈ పురస్కారం ఎంతో ప్రత్యేకం. రాష్ట్ర ప్రభుత్వం నా నటనని మెచ్చి పురస్కారం ఇచ్చిందని అన్నారు. ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న నాగచైతన్య మాట్లాడుతూ 'పదహారేళ్ల సినీ ప్రయాణంలో ఇదెంతో ప్రత్యేకమైన గుర్తింపు. గద్దర్ గొప్ప వ్యక్తి, విప్లవకారుడు. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీనియర్ కథానాయిక మాధురీ దీక్షిత్ నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'కళాకారులకు ఎక్కడ గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం, ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నానుడి. దాని అర్థం పరమార్థం గ్రహించి నిర్లక్ష్యానికి గురైన పురస్కారాల్ని మళ్లీ పునరుద్ధరించి, పునరుజ్జీవం పోసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మేం కలిసిన ప్రతిసారీ సినిమా గురించి, సినిమా అభివృద్ధి గురించే చర్చ ఉంటుంది. తెలుగు సినిమా, దక్షిణ భారత సినిమా అని కాదు, భారతదేశ సినిమాకు హైదరాబాద్‌ని కేంద్రంగా నిలిపేందుకు, ఆ దిశగా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ జరిగినప్పుడు సినిమాకి ప్రాధాన్యం కల్పించారు. చిత్ర పరిశ్రమకు చెందిన మంచి చెడులు చర్చించి సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చారు. సినిమావాళ్లకు అతి దగ్గరగా ఉన్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గద్దర్ సినీ పురస్కారాల్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆ దిశగా ప్రోత్సహిస్తే యువతరం మరిన్ని సినిమాలు చేస్తుంది' అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కథానాయకుడు నాగార్జున చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం అందుకున్న జయసుధ మాట్లాడుతూ 'ఏఎన్నార్‌తో ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించాను.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.